
కలెక్టరేట్లో..


కార్పొరేషన్ కార్యాలయంలో..


డీసీసీబీలో..


జెండా వందనం చేస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

త్రివర్ణ పతాక రెపరెపలు

నెల్లూరు(బారకాసు): గణతంత్ర దినోత్సవాన్ని నగరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

• స్మార్ట్ సిటీగా నగరాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా అనేక చర్యలు చేపడుతున్నామని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు మేయర్ స్రవంతి, కమిషనర్ నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలను అందించిన సిబ్బందికి ప్రశంసపత్రాలను అందజేశారు. అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్ఈ సంపత్‌కుమార్, సిటీ ప్లానర్ దేవీకుమారి, ఎంహెచ్ఓ వెంకటరమణ పాల్గొన్నారు.

• 21వ డివిజన్ పరిధిలోని ఎన్జీఓ కాలనీ సచివాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్పొరేటర్ మొయిళ్ల గౌరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పెంచలనర్సారెడ్డి, రాజారెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, సుబ్బారావు, మాల్యాద్రిరెడ్డి, సాయి, బుజ్జన్న పాల్గొన్నారు.

• నిప్పో సెంటర్ సమీపంలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్ఓ చంద్రశేఖర్.. పొదలకూరు రోడ్డులోని సామాజిక అటవీ శాఖ జిల్లా కార్యాలయంలో ఇన్‌చార్జి డీఎఫ్ఓ చంద్రశేఖర్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

• సుబేదారుపేట సమీపంలోని మెప్మా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను పీడీ రవీంద్ర ఎగురవేశారు.

• దర్గామిట్టలోని ఆర్ అండ్ బీ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎస్ఈ గంగాధరం ఆవిష్కరించారు.

• అర్బన్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని ఆర్ అండ్ బీ నెల్లూరు డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

• 32వ డివిజన్ పరిధిలోని వెంగళరావునగర్‌లో గల తాతయ్య బడిలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ట్యాబ్‌లు, స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, నేతలు అజీజ్, సర్దార్‌భాయ్, మంజూర్, హఫీజ్, షఫీ, ప్రసాద్, సుభానీ, షమీ, జావీద్ పాల్గొన్నారు.

• బాలాజీనగర్‌లోని వికాస్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో సర్వోదయ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కార్పొరేటర్ కర్తం ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపల్ కర్తం జ్యోతిప్రతాప్ పాల్గొన్నారు.


వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో..


గురుకుల పాఠశాలలో..

నెల్లూరు(క్రైమ్): ఎస్పీ క్యాంప్.. పోలీస్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఎగురవేశారు. ఏఎస్పీలు సౌజన్య, ప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

• నగరంలోని పోలీస్‌స్టేషన్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఇన్‌స్పెక్టర్లు అశోక్‌కుమార్, బాబీ, కల్యాణ్‌రాజు, అల్తాఫ్ హుస్సేన్, నారాయణ, వీరానాయక్ పాల్గొన్నారు.

• ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్.. సీసీఎస్ పోలీస్‌స్టేషన్లో ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

• నగరంలోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్పీ రాజేశ్వరరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు మాణిక్యరావు, సుధాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు (దర్గామిట్ట): కలెక్టరేట్లో గణతంత్ర దినోత్సవాన్ని జేసీ కూర్మనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. డీఆర్వో లవన్న, డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీడీ సదారావు, ఏఓ షఫీమాలిక్, జిల్లా ఖజానాధికారి గంగాద్రి, ఏటీఓ లోకేశ్ పాల్గొన్నారు.

నెల్లూరు (టౌన్): నగరంలోని శ్రీమేధ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ కొండారెడ్డి పాల్గొన్నారు.

• వేదాయపాళెంలోని లిల్లీ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణచైతన్య పాల్గొన్నారు.

• ఓవెల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ గీతాదేవి హాజరయ్యారు. జీఎం వేణు, ప్రధానోపాధ్యాయులు రఫీ, మీనాక్షి పాల్గొన్నారు.

• నవాబుపేటలోని రవీంద్రభారతి స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి శ్రీహరి, డీన్ శ్రీనివాసులురెడ్డి, డాక్టర్లు పూజ, భానుప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపల్ నిరుపమ పాల్గొన్నారు.

• బాలాజీనగర్‌లోని నలంద స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మజహర్, డైరెక్టర్ వశీం, ఫహీమ్, ప్రిన్సిపల్ లక్ష్మీదివ్య, ప్రధానోపాధ్యాయులు హేమలత పాల్గొన్నారు.

• ధనలక్ష్మీపురంలోని రత్నం సీబీఎస్ఈ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఆర్డీఓ భక్తవత్సలరెడ్డి, గోపీచంద్, ప్రిన్సిపల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

• డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ గిరి పాల్గొన్నారు.

• విశ్వసాయి జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

• దర్గామిట్టలోని భార్గవి ఆటో మొబైల్స్ షోరూమ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ కొండా బలరామిరెడ్డి, డైరెక్టర్లు కొండా నిరంజన్‌రెడ్డి, సీజీఎం రవికుమార్ పాల్గొన్నారు.

నెల్లూరు(బృందావనం): భక్తవత్సలనగర్‌లోని పింఛనర్ల సంఘ భవనంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. అనంతరం పింఛనర్ల సంఘ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జరిపారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్సెమ్ గౌస్, ఎస్వీవీఎస్ మూర్తి, యూటీఎఫ్ రాష్ట్ర నేత బాబురెడ్డి, కోశాధికారి హజరత్తయ్య, సంఘ ఉపాధ్యక్షులు ఖాసిం, వీరేంద్రనాథ్, మస్తానయ్య, గోపాల్, చెంచురెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

• కొండాయపాళెం రోడ్డులోని జనహిత, వాత్సల్య ఆశ్రమ ఆధ్వర్యంలోని భారతీయ విద్యావికాస్ స్కూల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్రాంత ఎస్పీ అల్లూరి రామకృష్ణంరాజు, జీవీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ నందకిషోర్, ఏపీజీఈఎఫ్ జిల్లా చైర్మన్ సుధాకర్‌రావు, సుబ్బారావు, పరిమళ, విజయమ్మ, జనహిత, వాత్సల్య కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివరావు, మల్లికార్జున, గిరి పాల్గొన్నారు.

• వీఆర్సీ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నేతలు కోడూరు సత్యం, లక్ష్మీనారాయణ, జయప్రద, డాక్టర్ సతీష్, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, లక్ష్మి, జయప్రకాష్ పాల్గొన్నారు.

• ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని రోటరీ ఆడిటోరియం ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని రోటరీ క్లబ్, నెల్లూరు ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లబ్ కార్యదర్శి ఉదయభాస్కర్, శేఖర్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, సుబ్బారెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: నగరంలోని ఆర్టీసీ ప్రధాన బస్టాండ్‌లో జాతీయ జెండాను ఆర్ఎం శేషయ్య ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన పలువురికి ప్రశంసపత్రాలను అందజేశారు.

• నగరంలోని రెడ్‌క్రాస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, సురేష్, ఎమ్మెస్సార్ స్పాస్టిక్స్ సెంటర్ కో కన్వీనర్ బలరామయ్య నాయుడు, కమిటీ సభ్యులు విశ్వం, గురునాథం పాల్గొన్నారు.

• నారాయణ వైద్య కళాశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి ఎగురవేశారు.

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గణతంత్ర దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి సుబ్బరాయుడు, నలుబోలు బలరామనాయుడు, వినుకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నెల్లూరు (పొగతోట): నగరంలోని జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని సీఈఓ చిరంజీవి ఆవిష్కరించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు.

• డ్వామా కార్యాలయంలో పీడీ వెంకట్రావ్.. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో డీపీఓ సుస్మితారెడ్డి.. డీఆర్డీఏ కార్యాలయంలో పీడీ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు.

నెల్లూరు (లీగల్): జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు.

• జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్, బార్ అసోసియేషన్ ట్రెజరర్ ధన్‌పాల్ రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని టీటీడీ ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. కనుపర్తిపాడులోని వీపీఆర్ విద్య స్కూల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

• శ్రామికనగర్‌లోని ఎస్వీఎస్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఉషాకిరణ్, కరస్పాండెంట్ వెంకటేశ్వర్లురెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి గౌరి, మురళీమోహన్‌రాజు పాల్గొన్నారు.

• కొత్తూరులోని కేంద్రీయ విద్యాలయలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ శంకరయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఒట్టూరు సుధాకర్, డైరెక్టర్ తాటిపర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఎస్వీఎస్ స్కూల్లో..


వీపీఆర్ విద్యలో..

• బీవీనగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ లలితా శివజ్యోతి పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని డీసీసీబీలో జాతీయ పతాకాన్ని బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఎగురవేశారు. సీఈఓ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ సరిత, డీజీఎంలు ఉషారాణి, నాగేంద్రకుమారి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

• స్టోన్‌హౌస్‌పేటలోని డీసీఎమ్మెస్ కార్యాలయ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ వీరి చలపతిరావు, బీఎం వెంకటస్వామి, డైరెక్టర్ ఖిల్జీ సలీమ్ పాల్గొన్నారు.

• జిల్లా సహకారాధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీఓ సుధాభారతి, సహకారశాఖ విద్యాధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు..

• విద్యుత్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టెక్నికల్ బాలచంద్రశేషాద్రి పాల్గొన్నారు.

• నగరంలోని ఈస్ట్ – 1 సెక్షన్ పరిధిలో గల కిసాన్‌నగర్ సబ్‌స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మధుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

• నగరంలోని ఇందిరాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు దేవకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ పాల్గొన్నారు.

నెల్లూరు (వేదాయపాళెం): వీఆర్సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మందా బాబ్జీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అసోసియేషన్ నేతలు కుల్లూరు ప్రభాకర్, కొమ్మల కృష్ణయ్య, రమణయ్య పాల్గొన్నారు.

• ఆటోనగర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురళీకృష్ణ, ఉపాధ్యాయుడు శ్రీహరి పాల్గొన్నారు.

• నగరంలోని విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు వెంకటశేషయ్య ఆచారి, కార్పొరేటర్ వేలూరు మహేష్, జానకిరామయ్య, బాబు, రఘురామయ్య, మోహన్, సురేష్ పాల్గొన్నారు.


డీకేడబ్ల్యూ కళాశాలలో..


జనహిత, వాత్సల్యలో..


నారాయణ వైద్య కళాశాలలో..


ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు(దర్గామిట్ట): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. రానున్న ఎన్నికలపై వీరు చర్చించారు.

స్మైల్ వాకర్స్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో స్మైల్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని శుక్రవారం నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా రామానాయుడు, వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడిగా గణపం రాజగోపాల్‌రెడ్డి, అధ్యక్షుడిగా సోమ భక్తవత్సలరెడ్డి, కోశాధికారిగా సరాబు వెంకటసత్యనారాయణ, కార్యదర్శులుగా కమరుద్దీన్, మదార్, జాయింట్ సెక్రటరీ, ట్రెజరర్లుగా పెల్లేటి సతీష్‌రెడ్డి, సుబ్బారావు ప్రమాణ స్వీకారం చేశారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 203 గవర్నర్ పలగాటి శ్రీనివాసులురెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ మెంబర్ రాఘవరెడ్డి, కేబినెట్ బులెటిన్ ఎడిటర్, పీఆర్వో నలుబోలు బలరామయ్యనాయుడు, డిప్యూటీ గవర్నర్ రఘురామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండల సర్వసభ్య సమావేశం నేడు

నెల్లూరు రూరల్: నగరంలోని రూరల్ ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నామని ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలేంద్రకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

నాట్య కళాకారిణి భవ్యహాసినికి అవార్డు



నెల్లూరు(బృందావనం): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా అవార్డును నాట్య కళాకారిణి భవ్యహాసిని అందుకున్నారు. గతేడాది జూలై 23న అరుణాచలంలో 14 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణను భరత నాట్యంతో 3.36 గంటల వ్యవధిలో చేసినందుకు గానూ ఈ అవార్డు లభించింది.

సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతల స్వీకరణ



నెల్లూరు(క్రైమ్): నెల్లూరు సౌత్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా రోశయ్య బాధ్యతలను శుక్రవారం స్వీకరించారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, ఏఎస్పీ సౌజన్య, నగర ట్రాఫిక్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్‌ను మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు.

ఎంపీ ఆదాలకు సత్కారం



నెల్లూరు (వేదాయపాళెం): కల్లూరుపల్లిలోని ఇందిరమ్మ కాలనీలో రోడ్ల నిర్మాణానికి ఎంపీ గ్రాంట్ నుంచి రూ.ఐదు లక్షలు కేటాయించిన ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి బీసీ సంఘ నేతలు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ మేరకు నగరంలోని ఎంపీ నివాసంలో కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలను తెలిపారు. నేతలు జిలానీ, మురళి, పద్మజాయాదవ్, వెంకయ్య, బాలాజీ, శివరామ్‌కృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని రేబాల ఆస్పత్రి సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేబాల వీధి, ఉస్మాన్‌సాహెబ్‌పేట, శివాలయంవీధి, ఎన్జీఆర్ లేఅవుట్, ఏసీనగర్, రామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పారు.

• సరస్వతీనగర్‌లోని సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్లో మరమ్మతుల కారణంగా రామ్‌నగర్, పాతమిలటరీ కాలనీ, క్రాంతినగర్, సరస్వతీనగర్, టెక్కేమిట్ట తదితర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా ఉండదన్నారు.

గవర్నర్ విందుకు యోగా క్రీడాకారిణి



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఎట్ హోమ్ విందుకు నెల్లూరుకు చెందిన అంతర్జాతీయ యోగా క్రీడాకారిణి పాటూరు అరుణకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించారు.

వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ



నెల్లూరు (టౌన్): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని కస్తూరిదేవి బాలికోన్నత పాఠశాలలో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రథమ స్థానంలో పాఠశాలకు చెందిన రేవతి నిలిచారు. ఈ క్రమంలో కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా బహుమతిని విద్యార్థి అందుకుంది.

సాయిహృదయ మందిరంలో పూజలు



నెల్లూరు(బారకాసు): గోమతినగర్‌లోని సాయిహృదయ మందిర వార్షికోత్సవాన్ని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మందిర గౌరవాధ్యక్షుడు మురళీకృష్ణ, సమితి జిల్లా అధ్యక్షుడు సుధాకర్, కన్వీనర్ కొండా శేషగిరిరావు పాల్గొన్నారు.